ప్రకాశం జిల్లా తేది:18.10.2022

**నాగులుప్పలపాడు పోలీస్ స్టేషన్ లో వార్షిక తనిఖీ నిర్వహించిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్ ఐపియస్ గారు**

**పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేసేలా పోలీస్ అధికారులు కృషి చెయ్యాలి**

**నేరాల కట్టడి, రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**పోలీస్ సిబ్బంది వృత్తి నైపుణ్యాన్ని, సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోని ప్రజలకు మెరుగైన సేవలందించాలి**

**మహిళా పోలీసులు గ్రామల్లోని అసాంఘిక కార్యకలాపాల గురించి పై అధికారులకు తెలియచేసి వాటి కట్టడికి కృషి చెయ్యాలి**

వార్షిక తనిఖీల్లో భాగంగా ఒంగోలు రూరల్ సర్కిల్ లోని నాగులుప్పలపాడు పోలీస్ స్టేషన్ ను ఈ రోజు జిల్లా ఎస్పీ గారు తనిఖీ చేసారు. ముందుగా స్టేషన్ ఆవరణాన్ని మరియు పోలీస్ క్వార్టర్స్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పోలీసు స్టేషన్ లోని వివిధ రూములను, వుమెన్ హెల్ప్ డిస్క్, క్రైమ్ మ్యాప్, వివిధ కేసుల్లో సీజ్ చేయబడిన వాహనాలను పరిశీలించారు.

యన్.జి పాడు పోలీసు స్టేషన్లకు సంబంధించిన గ్రేవ్/నాన్ గ్రేవ్ కేసులు, దొంగతనాలు, అక్రమ ఇసుక, గుట్కా కేసులు, రోడ్డు ప్రమాదాలు మరియు ఇతర కేసుల యొక్క సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రయల్ కేసుల ఫైళ్లను, మరియు పలు రిజిస్టర్ లను క్షుణ్ణంగా పరిశీలించారు. విచారణ దశలో ఉన్న లాంగ్ పెండింగ్ కేసులు, క్లిష్టమైన గ్రేవ్ కేసుల్లో పురోగతి, దర్యాప్తు ఏ విధంగా జరుగుతున్నది మొదలగు అంశాలను గూర్చి ఆరా తీసి సదరు కేసుల ఛేదింపునకు దోహదపడే దర్యాప్తు విధానాలపై పోలీసులకు ఎస్పీ గారు దిశానిర్దేశం చేసారు.

పోలీసు స్టేషన్ పరిధిలో నేర మరియు శాంతి భద్రతల పరిస్థితి గురించి, ఎక్కువగా జరిగే నేరాలపై ఆరా తీశారు. రోడ్డు ప్రమాదాల నివారణ, దొంగతనాల కట్టడి, 174 CrPC కేసులు, మిస్సింగ్ కేసులు, మహిళలు, చిన్న పిల్లలపై జరిగే నేరాలు, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. దేవాలయాలు, ప్రార్థనా మందిరాల వద్ద నిరంతర నిఘా ఉండేలా చర్యలు తీసుకోవాలని, రౌడీ షీటర్ల కదలికలు, పాత నేరస్థులపై మరియు వారి కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, స్టేషన్ పరిధిలో ఏదైనా అనుకోని ఘటనలు జరగకుండా తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.

అనంతరం ఎస్పీ గారు సచివాలయ మహిళా పోలీసులతో మాట్లాడి వారు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ స్థాయిలో సివిల్ వివాదాలు, చెడు నడత కలిగిన వ్యక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి

సమాచారమును గూగుల్ ఫార్మ్స్ లో పొందుపర్చాలని, ప్రజలకు సైబర్ మోసాలు, ఫేక్ లోన్ యాప్ లుపై అవగాహన కల్పించాలని, కళాశాలల విద్యార్థులకు ఈవ్ టీజింగ్, గుడ్ టచ్, బ్యాడ్  టచ్, దిశా యాప్ పై అవగాహన కల్పించాలని, గ్రామాల్లో మహిళలకు ఏదైనా సమస్య ఉంటే మహిళా పోలీసులు ఉన్నారనే భరోసా కల్పించేలా స్పందించాలని సూచించారు.

పోలీసు స్టేషన్ల లోని సిబ్బందితో మాట్లాడుతూ వారి పని తీరు, వారు ఏ ఏ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్నారు, అక్కడ ఏటువంటి పరిస్థితులు ఉన్నాయని  అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది  వృత్తి నైపుణ్యాన్ని, సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోని ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. స్టేషన్లో పనిచేసే సిబ్బందికి  ఏదైనా సమస్య ఉన్న వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు.

నాగులుప్పలపాడులో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల కంట్రోల్ రూమ్ ను ఎస్పీ గారు ప్రారంభించారు. సీసీ కెమెరాలు నేరాల నియంత్రణకు ఎంతోగానో దోహదపడుతాయని,  సీసీ కెమెరాలు పోలీసులకు మూడో కన్నులా పనిచేస్తాయని అన్నారు. అనంతరం ఎస్పీ గారు పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటి  సిబ్బంది అందరూ స్టేషన్ పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, పచ్చదనంగా ఉంచుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎస్పీ గారు వెంట ఒంగోలు డిఎస్పీ యు. నాగరాజు, *DSB DSP* బి.మరియదాసు, ఒంగోలు రూరల్ సిఐ ఆర్. రాంబాబు, నాగులుప్పలపాడు ఎస్సై రమణయ్య, ఎస్పీ సిసి నారాయణ మరియు పోలీసు సిబ్బంది ఉన్నారు.




PRAKASAM POLICE
PRAKASAM
POLICE
NAGULUPPALAPADU POLICE


స్పందన










